


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## తోటపల్లి నుంచి నీరు విడుదల


- మూడు జిల్లాల రైతాంగానికి మేలు పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

లస్కర్ల భర్తీకి ప్రతిపాదనలకు ఆదేశం

5

## మామిడి రైతుకు వెన్నుదన్ను

- 3.08 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- సీఎం చంద్రబాబు సమీక్షలతో ఫలితాలు
- మూడు జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు
- కిలోకు రూ.12 ధర లభించేలా చర్యలు



*గత వైసీపీ ప్రభుత్వంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు చర్యలతో వారికి మేలు జరుగుతోంది. తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేస్తుండటంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు 3.08 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు.*

2

### కోర్కెలు నిండుగ..

## రొట్టెల పండుగ



4

- నెల్లూరులో అట్టహాసంగా ప్రారంభం
- బారా షహీద్ దర్గాకు పోటెత్తిన భక్తులు
- జనసంద్రంతో స్వర్ణాల చెరువు కిటకిట
- రొట్టెలు మార్చుకుని మొక్కులు
- తొలిరోజు 2 లక్షల మందికి పైనే రాక

నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే పండుగకు దేశ, విదేశాల నుంచి తరలివస్తున్నారు. స్వర్ణాల చెరువులో భక్తులు కోర్కెల రొట్టెలు మార్చుకుని మొక్కులు తీర్చుకున్నారు. తొలిరోజు రెండు లక్షల మందికి పైనే సందర్శించుకున్నట్లు అంచనా.



## నెల్లూరు చేరుకున్న లోకేష్

*నేడు నగరంలో పర్యటన - వీఆర్ హైస్కూల్ ప్రారంభం - రొట్టెల పండుగ సందర్శన*

3

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం నెల్లూరు పట్టణంలో పర్యటించనున్నారు. ఆదివారం రాత్రి ఆయన రేణిగుంట చేరుకుని అక్కడ నుంచి నెల్లూరు వచ్చారు. పార్టీ శ్రేణులు, నగర వాసులు వేలాదిగా తరలివచ్చి స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు నెల్లూరు సిటీలో వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభిస్తారు. 11 గంటలకు నెల్లూరు సిటీ నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంట లకు నెల్లూరు సిటీ నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి నెల్లూరు నగరంలో బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొంటారు.





### తొలి ఏకాదశి..

6

## కిటకిటలాడిన ఆలయాలు

*పర్వదినాన భక్తిశ్రద్ధలతో పూజలు - ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు*

తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా ఇంద్రకీలాద్రి జనసంద్రంగా మారింది. కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. రద్దీ దృష్ట్యా అంతరాలయ దర్శనాలకు అనుమతిపై నియంత్రణ విధించారు.

### ప్రభుత్వ విద్యకు

## బ్రాండ్ అంబాసిడర్స్..మా'స్టార్స్'

*టీచర్లకు లోకేష్ అభినందనలు - ప్రైవేటు కన్నా ధీటని ప్రశంసలు*



అమరావతి (చైతన్యరథం): తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులను మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా అభినందించారు. ఈ మా'స్టార్స్' ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్.. మీకు హ్యాట్సా ఫ్. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరే మీరు.. మీ పిల్లలను కూడా అదే పాఠశాలల్లో చేర్పించడం ఆదర్శనీయం. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైనవని గవర్నమెంట్ స్కూళ్లలో చదివిన మీ పిల్లలు సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు జడ్పీ పాఠశా లలో స్కూల్ అసిస్టెంట్ బొంతు మధుబాబు, పంగిడిగూడెం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు బాబూ రాజేంద్రప్రసాద్, సోమరాజుచెరువు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వీరవాస రపు బాలకరుణాకరరావులకు అభినందనలు అంటూ పోస్ట్ చేశారు.

చైతన్యరథం

# మామిడి రైతుకు వెన్నుదన్ను

- 3.08 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- సీఎం చంద్రబాబు సమీక్షలతో ఫలితాలు
- మూడు జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు
- కిలోకు రూ.12 ధర లభించేలా చర్యలు

అమరావతి (చైతన్యరథం): తోతాపురి మామిడి రైతుల విషయం లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటివరకూ 3,08, 261 మెట్రిక్ టన్నుల మేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థ్యం మేరకు మామిడిని కొనుగోలు చేస్తు న్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పా టు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్థ్యం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదే శించారు. రైతులకు అదనంగా కిలోకు రూ.4 మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కిలోకు రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కిలో మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలిపోయిన ఉత్పత్తిని విక్ర యించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే సీఎం చంద్రబా బు లేఖ కూడా రాశారు.




## విష్ణుమూర్తి అనుగ్రహంతో
# అందరికీ మంచి జరగాలి

### సీఎం చంద్రబాబు, లోకేష్ - తొలిఏకాదశి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): తొలి ఏకాదశి పర్వదినం సంద ర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శు భాకాంక్షలు తెలిపా రు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశిన విష్ణు మూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని చంద్రబాబు ఆకాం క్షించారు. సమృద్ధిగా వర్షాలు పడి..పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని కోరుకున్నారు. నారా లోకేష్ ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. ఈ ఏకాదశి నుంచే పండుగలన్నీ ప్రారంభమవుతాయి. శ్రీ మహావిష్ణువు యోగనిద్ర లోకి వెళ్లే రోజు. ఈ ఆషాడ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోస్ట్ చేశారు.

## మానవతావాది జగ్జీవన్

### సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి

అమరావతి(చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. సామాజిక న్యాయం, బడుగుల హక్కుల పరిరక్షణ, అసమానతలు లేని సమాజం కోసం జీవితాంతం కృషిచేసిన దేశభక్తుడు జగ్జీవన్ అని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ అలుపెరుగని పోరాటం చేశారు.. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం పునరంకితం కావడమే మనం అర్పించే ఘననివాళి అంటూ లోకేష్ ఎక్స్ వేదికగా స్మరించుకున్నారు.










# లోకేష్‌కు బ్రహ్మరథం



## రేణిగుంట, నెల్లూరులో ఘనస్వాగతం



నెల్లూరు పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు చేరుకున్నా రు. పార్టీ శ్రేణులతో పాటు నగర వాసులు లోకేష్‌ను చూసేందుకు పెద్దఎత్తున తరలి వచ్చారు. వారిని అదుపు చేయడం కష్టతరమైంది. లోకేష్ వారికి అభివాదం చేశారు. కాగా లోకేష్ సోమవారం నెల్లూరు పట్టణంలో పర్యటించనున్నారు.

ఉదయం తొమ్మిది గంటలకు నెల్లూరు సిటీలో వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభిస్తారు. 11 గంటలకు నెల్లూరు సిటీ నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు నెల్లూరు సిటీ నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పాల్గొం టారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి నెల్లూరు నగరంలో బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొంటారు.









చైతన్యరథం

# కోర్కెలు నిండుగ..

# రొట్టెల పండుగ



- నెల్లూరులో అట్టహాసంగా ప్రారంభం
- బారా షహీద్ దర్గాకు పోటెత్తిన భక్తులు
- జనసంద్రంతో స్వర్ణాల చెరువు కిటకిట
- రొట్టెలు మార్చుకుని మొక్కులు
- తొలిరోజు 2 లక్షల మందికి పైనే రాక



నెల్లూరు(చైతన్యరథం): రాష్ట్ర పండుగగా ప్రసిద్ధి చెందిన నెల్లూ రు స్వర్ణాల చెరువులో రొట్టెల పండుగ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. బారాషహీద్ దర్గా జనసంద్రంతో కిటకిట లాడిం ది. ఐదురోజుల పాటు జరగనున్న పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు అంచనా. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టారు. బారా షహీద్ దర్గాను దర్శించుకుని స్వర్ణాల చెరువులో కోర్కెల రొట్టెలు మార్చుకున్నారు. కోర్కెలతో వచ్చిన వారు వివిధ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. దర్గా ప్రాం గణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటి కప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసి నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు. స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్ర మత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం**

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్న దాన కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలిరోజు సుమారు 30 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు. రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియాకు ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్‌ను మున్సిపల్ అధికారులు ఏర్పా టు చేశారు.







## కూటమి ప్రభుత్వంలో బీసీలకు అగ్రపీఠం

**జగన్‌రెడ్డి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు - మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం**



తిరుపతి (చైతన్యరథం): బీసీలు అంటే బలం, చైతన్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అభి వర్ణించారు. అలాంటి బీసీల ఆత్మగౌరవాన్ని గత పాలకులు దెబ్బతీసేలా వ్యవహరించారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. ఆదివారం తిరుపతిలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ – పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ ఆత్మ గౌరవ సభ నిర్వహిం చారు. ఈ సభలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్‌తో పాటు అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బీసీలంటే ముందుండి నడిపించే వాళ్లని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు నిరూపించారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల్లో బీసీలకు అగ్ర పీఠం వేస్తుందని చెప్పారు. అలాగే ఈ కూటమి ప్రభుత్వంలో కీలక శాఖలన్నీ బీసీ నేతల చేతుల్లోనే ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.. కుల గణన ద్వారా బీసీలకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్ వల్ల అనర్హులకి పట్టం కట్టినట్టు అవుతుందని గతంలో పార్లమెంట్‌లో రాజీవ్ గాంధీ పేర్కొన్నారని గుర్తు చేశారు. బీసీల కోసం ప్రధాని మోదీ రాజ్యాంగ సవరణలు చాలా చేశారని వివరించారు. గత ప్రభు త్వంలో బీసీలను అణచివేశారని వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. అలాగే గత జగన్ ప్రభుత్వ హయాంలో బీసీల పట్ల వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎండగ ట్టారు. కానీ ఈ కూటమి ప్రభుత్వంలో బీసీలకు అగ్రస్థానంలో చోటు ఉందని గుర్తు చేశారు.

## శునకాన్ని ఢీకొన్న వందేభారత్

## 20 నిమిషాలు ఆగిన రైలు

**- చీరాల స్టేషన్ సమీపంలో ఘటన**



చీరాల (చైతన్యరథం): శునకాన్ని ఢీకొనడంతో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బాపట్ల జిల్లా చీరాల రైల్వేస్టేషన్ సమీపంలో దాదాపు 20 నిమిషాలకు పైగా నిలిచిపోయింది. ఆదివారం సాయంత్రం చీరాల వైకుంఠపురం రైల్వే గేటు సమీపంలో విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. పట్టాలు దాటుతున్న శునకాన్ని ఢీకొట్టింది. దీంతో శునకం కళేబరం ఇంజిన్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో రైలు నిలిచిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది వచ్చి రైలుకు ఇరుక్కుపోయిన శు నకం కళేబరాన్ని బయటకు తీశారు. దీంతో 20 నిమిషాల తర్వాత రైలు బయలుదేరి వెళ్లింది.

చైతన్యరథం

# తోటపల్లి నుంచి నీరు విడుదల



- మూడు జిల్లాల రైతాంగానికి మేలు
- పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- లస్కర్ల భర్తీకి ప్రతిపాదనలకు ఆదేశం

పార్వతీపురం (చైతన్యరథం): స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివారం తోటపల్లి జలాశయం నుంచి ఖరీఫ్‌కు నీటిని విడుదల చేశారు. పార్వతీపురం మన్యం, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని దాదాపు 17 మండలాల్లోని చిన్న నీటిపారుదల ట్యాంకులను నింపడానికి నీటిని విడుదల చేశారు. ఇది ప్రాజెక్ట్ కింద చివర ఆయకట్టు వరకు నీటి నిర్వహణకు సహాయపడుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తోట పల్లి రైతుల త్యాగం కారణంగా ఈ ప్రాజెక్టు మూడు జిల్లాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. లస్కర్ల నియామకానికి ప్రతి పాదనలు సమర్పించాలని, దీని కోసం శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జంఝావతి, కోటియా సమ స్యలపై ఒడిశా ముఖ్యమంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పూర్ణపాడు - లాబేసు వంతెన త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులకు అడ్డంకులు సృష్టించవద్దని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఆమె విజ్ఞప్తి చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పార్వతీపురం సబ్ కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూమి సమస్య పరిష్కారమైందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కొన్ని పనులు మంజూరు చేశామని ఆయన అన్నారు. ఏదైనా పని పెండింగ్‌లో ఉంటే, వాటిని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ రిజర్వాయర్ పర్యాటక అభివృద్ధికి చాలా అనుకూలంగా ఉందని, దాని గురిం చి ఆలోచిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జల వనరుల సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వి.ఎన్.స్వర్ణకుమార్, తోటపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ మన్మథరావు, డిప్యూటీ ఈఈ బి.గోవిందరావు, రఘు, తోటపల్లి నీటి సరఫరా కమిటీ అధ్యక్షులు పల్లా పాపినాయుడు, ట్రైకార్ బోర్డు సభ్యులు పువ్వల లావణ్య, ఇతర అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ-డీలుగా నగర సామాజిక వర్గీయులు

**కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం - బీసీ సంక్షేమ మంత్రి సవిత హామీ**

తాడేపల్లి/అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాల సామాజిక వర్గీయులను బీసీ-డీలుగా గుర్తించి కుల ధ్రువీ కరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయు లతో కలిసి టీడీపీ బీసీ నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బీసీ-డీ కులధ్రువీకరణ పత్రాలు అందజేయాలని జీవో ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖతో పాటు కృష్ణా జిల్లాలో మాత్ర మే నగరాలకు బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు వివరించారు. మిగిలిన జిల్లాలో బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ కావడం లేదని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు కోల్పో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సవిత కుల ధ్రువీకరణ పత్రాల జారీపై అధికారులతో మాట్లాడ తానని హామీ ఇచ్చారు. జీవో ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న



నగరాలలో సామాజిక వర్గీయులను బీసీ-డీలుగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజికవర్గ ప్రతినిధులు కుమార్ నాయుడు, నల్లాని గిరిధర్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమలకు యువతకు ఉపాధి

**పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు - మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి**

విజయనగరం(చైతన్యరథం): రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసు కొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. విజయనగరంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు పాలన చూసే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. విజయనగరం జిల్లాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని వివరించారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలకు ప్రజ లు ఘనస్వాగతం పలుకుతున్నారని చెప్పారు. వైసీపీ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తమ ప్రభుత్వం చెల్లిస్తుందని.. దీర్ఘకాలికంగా వదిలేసిన సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసు కుంటుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని.. ఈ విషయాన్ని ధైర్యంగా చెబుతున్నామ న్నారు. పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు.



# ఏడాది పాలనలోనే అభివృద్ధి పథం

- సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం
- పీ4తో పేదరిక నిర్మూలనే చంద్రబాబు లక్ష్యం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- టంగుటూరు మండలం మర్లపాడులో
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



కొండపి (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృ ద్ధి, సంక్షేమం మేం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మర్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొ న్న మంత్రి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివ రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పడితే చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం. మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం. కానీ జగన్ గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు అన్న క్యాంటీన్‌తో పేదల ఆకలి తీర్చితే జగన్ అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టా రు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారం భించి పేదల ఆకలి తీర్చుతున్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకాలు

**హెూంమంత్రి అనిత అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): కజికిస్థాన్‌లో జరుగుతున్న ఏషి యన్ యూత్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్‌లో విజయనగరం జిల్లా కొండకరకాం గ్రామానికి చెంది న రెడ్డి భవాని సత్తా చాటింది. మూడు స్వర్ణ పతకాలు సాధించి రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత అభినందనలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టినా మొక్కవోని దీక్షతో విజేతగా నిలవడం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమ న్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన రెడ్డి భవాని ఎందరి కో స్ఫూర్తిదాయకమన్నారు. రెడ్డి భవాని విజయం కోసం అహర్నిశలు శ్రమించిన తండ్రి ఆదినారాయణ, కోచ్ ఆనంద్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధి రోహించేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందించేం దుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

# పొన్నూరు ఘటనపై వైసీపీ నేతల రాజకీయం



- నాగమల్లేశ్వరరావుకు వైద్యం అందకుండా కుట్ర
- సింగయ్య ఘటనలో కోటి చేతులు మారాయి
- తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఫిర్యాదు చేస్తా
- టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర ఫైర్

గుంటూరు (చైతన్యరథం): పొన్నూరు దాడి ఘటనపై వైసీపీ నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని మండిప డ్డారు. గుంటూరు జిల్లాలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు, తమను అప్రతిష్ట పాలు చేసేందుకు వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నాగమల్లేశ్వరరావుపై దాడి జరిగిన రోజు వైసీపీ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. టీడీపీ నేత బండ్లమూడి బాబురావు, అశోక్‌పై దాడి చేసేందుకు వైసీపీ వర్గీయులు కుట్ర పన్నారని విమర్శించారు. టీ స్టాల్ వద్దకు ఐదు గురు వైసీపీ నాయకులు టీడీపీ వారి మీద దాడికి వచ్చినట్లుగా తెలుస్తోందని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రతి దాడి చేశార ని గుర్తు చేశారు. నాగమల్లేశ్వరరావుపై దాడి తర్వాత పోలీసులు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారని తెలి పారు. అయితే వైసీపీ నేతలు ప్రైవేట్ ఆస్పత్రికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. వైసీపీ వ్యక్తికి చెందిన ఆస్పత్రికి తర లించి సరైన వైద్యం అందకుండా కుట్ర పన్నారని ధ్వజమెత్తారు. సింగయ్య మృతి ఘటనలో కోటి రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. నాగేమల్లేశ్వరావుపై జరిగిన దాడిలో కూడా కుట్ర దాగుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. కావాలనే వైద్యం అంద కుండా చేశారని దుయ్యబట్టారు. ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి తమ ప్రభుత్వంపై కుట్రకు తెరలేపారని ఫైర్ అయ్యారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

చైతన్యరథం

# తొలి ఏకాదశి..
# కిటకిటలాడిన ఆలయాలు

**పర్వదినాన భక్తిశ్రద్ధలతో పూజలు - ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు**



అమరావతి(చైతన్యరథం): తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారా యి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఆలయాలు జనసంద్రంగా మారాయి. ఉండ్రా జవరంలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటె త్తారు. తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వ శుభాలు కలుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వా సం. భక్తుల కోసం దేవస్థానం పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**ఇంద్రకీలాద్రి జనసంద్రం**

తొలి ఏకాదశి సందర్భంగా ఇంద్రకీలాద్రి జనసంద్రంగా మారింది. కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆషాడ సారెను సమర్పిస్తే మరింత శుభం కలుగుతుందనే ఉద్దేశంతో వం దల సంఖ్యలో భక్త బృందాలు ఆలయానికి తరలివచ్చాయి. దీంతో లిఫ్టరి, ఘాట్ రోడ్డు వైపు భక్తులు కిక్కిరిసిపోయారు. భక్తులు త్వరి తగతిన దర్శనాలు పూర్తిచేసుకుని కొండ పైనుంచి దిగువకు పంపేందుకు ఈవో శీనానాయక్‌తో పాటు ఏఈవోలు, ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ద్వారా రద్దీని ఈవో పరిశీలిస్తున్నారు. రద్దీ దృష్ట్యా అంతరాలయ దర్శనాలకు అనుమ తిపై నియంత్రణ విధించారు.





# స్మార్ట్‌గా దోమల నియంత్రణ

**ప్రజారోగ్య సంరక్షణకు ఏఐ విధానం - ఆరు కార్పొరేషన్లలో ప్రారంభానికి సిద్ధం**

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ వెక్టర్ ద్వారా వ్యాధుల నియంత్రణ కోసం డీప్ టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ దోమల నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారం భిస్తోంది. రాష్ట్రంలోని ఆరు ప్రధాన మునిసిపల్ కార్పొరేషన్లలో 66 ప్రాంతాల్లో పైలెట్ ప్రాతిపదికన కృత్రిమ మేధస్సు శక్తితో పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ ప్రారంభించనుంది. ఎస్ఎంవోఎస్ ప్రధానంగా దోమల బెడదను అరికట్టడం ద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే ఇందుకు సంబంధించి పురపాలక సిబ్బంది పని భారాన్ని తగ్గించడానికి, పట్టణ స్థానిక సంస్థల వ్యయాల ను కూడా తగ్గించేందుకు దోహదపడుతుంది. డ్రోన్లు, సెన్సార్లు, హీట్ మ్యాప్స్, ట్రాప్స్ వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాధ నాల సహాయంతో ఈ కార్యక్రమం మరింత సమర్ధవంతంగా పర్య వేక్షించబడుతుంది. గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 16 ప్రాంతాలు, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, విజయవాడలో 28, నెల్లూరులో 7, కర్నూలులో 6 ప్రాంతాల్లో ఈ పైలెట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుంది.

**దోమల నియంత్రణ ఇలా..**

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఆ శాఖ డైరెక్టర్ పి.సంపత్‌కుమార్ దీని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఇటీవల ఒక ప్రైవేట్ ఏజెన్సీ అభివృద్ధి చేసిన ఏఐ శక్తితో కూడిన స్మాస్ గురించి అధ్యయనం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ భాగంగా ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో ప్రధానంగా దోమలు



ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఏఐ శక్తితో కూడిన స్మార్ట్ దోమ సెన్సార్లు ఏర్పాటు చేయబడతాయి. ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతులు, వాటి లింగం, సాంద్రత, ఉష్ణోగ్ర త, తేమను గుర్తించగలవు. ఏదైనా నిర్దిష్ట ప్రాంతంలో దోమల సాంద్రత పరిమితి స్థాయిని మించినప్పుడు స్మాస్ ఆటోమేటిక్‌గా హెచ్చరికలను జారీ చేస్తుంది. ఈ విధంగా సృష్టించబడిన డేటా నిరంతరం కేంద్ర సర్వర్‌కు ప్రసారం చేయబడుతుంది మరియు రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్‌లో ఉంచబడుతుంది. "ఇది మరింత నిశి తంగా పర్యవేక్షణను అవకాశం కలిగిస్తుంది..ప్రభావి తమైన ప్రాం తాల్లో వేగవంతమైన ఫాగింగ్ చర్యలు చేసేందుకు దోహ దపడు తుంది. ప్రస్తుతం తక్కువ ప్రభావం చూపుతున్న బ్లైండ్ స్ప్రేయింగ్' ప్రక్రియకు బదులుగా దోమల సమర్ధవంతమైన నియంత్రణ కోసం డేటా ఆధారిత విధానం అనుసరించబడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సెన్సార్లు దోమల సాంద్రతను పర్యవేక్షించి లక్ష్య కేంద్రీకృత కార్యకలాపాలకు మార్గదర్శకత్వం అందిస్తాయని సురేష్‌కుమార్, సంపత్‌కుమార్ వెల్లడించారు. లార్వా సైడ్ చల్లడానికి డ్రోన్లను ఉపయోగించడం వల్ల తక్కువ రసాయనాల వినియోగం, సమ యం, వ్యయంతో విస్తృత ప్రాంతాలను కవర్ చేయడం ద్వారా సమర్థవంతమైన అధ్యయనం జరుగుతుందని చెప్పారు. సాక్ష్యాధార స్ప్రేయింగ్, రసాయనాల అధిక వినియోగం నిరోధం, ప్రజా ఆరోగ్య భద్రత ప్రోత్సాహం మొత్తం కార్యకలాపాలను పూర్తిగా ప్రత్యేక ఏజెన్సీలకు అవుట్‌సోర్స్ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యాచరణ జవాబుదారీతనం నిర్ధారిస్తూ చెల్లింపు ఫలితాధారి తంగా ఉంటుంది.. పౌరుల, క్షేత్ర స్థాయి కార్యకర్తల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే మొబైల్ యాప్లికేషన్లు (వెక్టర్ కంట్రోల్ మరియు పురమిత్ర) ద్వారా వాటిని ట్రాక్ చేస్తామని తెలిపారు. ఆసుపత్రుల నుంచి మలేరియా, డెంగ్యూ, గున్యా వంటి కేసుల గురించి రోజువారీ రిపోర్టింగ్ కోసం కూడా ఒక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా లక్ష్య కేంద్రీకృత చర్య కోసం (దోమల) హాట్‌స్పాట్లు గుర్తించబడతాయని వివరించారు. హాట్ స్పాట్లలో షెడ్యూల్ చేసిన ఫుమిగేషన్, లార్వా చికిత్స కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నారు. స్మాస్ యొక్క ఆశయం, విధానం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటమే. వెక్టర్ల నిరోధం ద్వారా వ్యాధుల నివారణ చోదక శక్తిగా ఉంటుందని గుర్తించారు.

# అధోగతి నుంచి ప్రగతి పథం వైపు ఏపీ

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పార్వతీపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం 4.1" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతుతో సాగుతున్నదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని మర్కొండపుట్టి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, బెనిఫిషియరీల పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను గమనించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల అభిప్రాయమే మాకు మార్గదర్శకం. ఇంటింటికి వెళ్లి ప్రజల అవసరాలు తెలుసుకోవడమే అసలైన ప్రజాసేవ.గత ప్రభుత్వ హయాంలో అధోగతికి గురైన సేవా వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ అందాలన్నదే లక్ష్యమని అన్నారు.





# ప్రజా ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్టణం, (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుపరిస్తామని రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తల్లికి వందనం పెన్షన్లు పెంపు ఉచితంగా మూడు సిలిండర్లు అన్నా క్యాంటీన్లు చెత్త పన్ను రద్దు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏడాది కాలంలో రాష్ట్రంలో ప్రజా రంజకమైన పరిపాలన అందించామని భవిష్యత్తులో నవ్యాంధ్రప్రదేశ్ని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్తామని పల్లా శ్రీనివాసరావు అన్నారు సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని 74 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న దుర్మార్గమైన పుట్టలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టారు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు మోడీ సహకారంతో నారా చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ చొరవతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు 15 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చామని అన్నారు కార్మికులు నిర్వాసితులు ప్రయోజనాలు కాపాడటమే తన జీవని అన్నారు గాజువాక భూ సమస్యకు మరొకసారి 45 జీవో ద్వారా శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు అగనంపూడి వద్ద టోల్ గేట్లు తొలగించి తన హామీలు నిలబెట్టుకున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ నియోజవర్గం మన టిడిపి యాప్ సమన్వయ కర్త పల్లా రమణ 74 వారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు కొండబాబు 74 క్లస్టర్ ఇంచార్జ్ దువ్వి శ్రీను మాజీ టిడిపి అధ్యక్షులు జాజుల గంగరాజు చిన్నోడు కోనరాజు, కరజాడ రామకృష్ణ కోన రమణ తదితరులు పాల్గొన్నారు




# నిబద్ధతకు నిలువుటద్దం సీఎం చంద్రబాబు పాలన

## తోటపల్లి ప్రాజెక్టు నీరు విడుదల చేసిన మంత్రి గుమ్మిడి, ఎమ్మెల్యే తోయక

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా అంతటా ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు సంతోషదాయకమైన రోజని కురుపాం ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ రైతుల త్యాగానికి ప్రతిఫలంగా తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 84,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఆదివారం తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీటి విడుదల కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. "సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రయోజనాలను గుర్తించి.. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 2003లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2015లో చంద్రబాబు నాయుడు ప్రజలకు అంకితం చేసారు.""ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మూడు సార్లు అంచనాలు సవరించగా, ఇప్పటివరకు ?1127.58 కోట్లు మంజూరు చేశారు. తాజా దశలో 4.71 కోట్లు ఎస్డీఎంఎఫ్ ద్వారా మంజూరు చేసి పనులు వేగంగా జరుగుతున్నాయి."2025లో జంగిల్ క్లియరెన్స్, పూడికతీతకు 67.60 లక్షలు ఎం గ్రాంట్ ద్వారా మంజూరయ్యాయి. పునరావాసం, లష్కర్ల నియామకం, పిల్లకాలువ భూ సమస్యల పరిష్కారం తక్షణమే చేపడతామన్నారు. ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందబోయే విస్తీర్ణం పార్వతీపురం మన్యం జిల్లా: 5,000 ఎకరాలని వివరించారు. విజయనగరం జిల్లా: 55,000 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా: 24,000 ఎకరాలు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో 100 రోడ్ల నిర్మాణం, ?130 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని పేర్కొన్నారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబు నాయుడు అని అభిప్రాయపడి, ప్రజా సేవే ప్రభుత్వ లక్ష్యంగా కొనసాగుతుందని తెలిపారు. "దాచుకోవడం, దోచుకోవడమే తెలిసిన ప్రభుత్వం. సొంత చెల్లెలి ఫోన్ టాప్ చేయించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిది," అని తీవ్రంగా విమర్శించారు. 84,000 ఎకరాలకు సాగునీరు, 503.23కోట్ల మంజూరుతో అభివృద్ధి కూటమి ప్రభుత్వ నిబద్ధతకు రైతుల్లో నమ్మకం కుదిరిందన్నారు.







# యాచకుల పిల్లలు బడిబాట పట్టాలి

## మంత్రి నారాయణ ఆదేశం

నెల్లూరు, (చైతన్యరథం): ప్రాథమిక విద్యకు దూరంగా.. రోడ్డు పక్కన యాచకులుగా ఉంటూ.. కాలం గడుపుతున్న గిరిజన చిన్నారులను గుర్తించి.. వారిని పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో బడికి వెళ్లకుండా తల్లిదండ్రులతో యాచక వృత్తిని కొనసాగిస్తున్న వారిని గుర్తించాలని సచివాలయ సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చదువు ప్రాధాన్యతను వారికి వివరించి.. స్కూల్లో చేర్పించాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఇవాల్టి నుంచి సిటీ నియోజకవర్గంలో బడి ఈడు పిల్లలు బడికి వెళ్లేలా చూడాలన్నారు. బాల కార్మికులను సైతం గుర్తించాలని ఆదేశించారు. బడికి వెళ్లకుండా రోడ్డు పక్కన యాచకులుగా ఉంటున్న చిన్నారులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని.. వారిని బడికి పంపే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు..

# రుడా చైర్మన్ ఆధ్వర్యంలో తొలి అడుగు

## ఇంటింటికీ కార్యకర్తల ప్రచారం

సీతానగరం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సరంలో ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఏర్పరచడానికి "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటికి ప్రచార కార్యక్రమం చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో సీతానగరం మండలంలోని సీతానగరం గ్రామంలో జరిగింది. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల గురించి మరియు ఆ గ్రామాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారు.







# సుపరిపాలనలో తొలి అడుగు ప్రజా విజయం

## కాకినాడలో ఇంటింట ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



కాకినాడ, సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాకినాడ ఇంద్రపాలెంలోని పల్లపు వీధి, రామాలయం, మెరక వీధి, కొత్తూరులో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికి హారతులు పట్టారు. మంత్రి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014-2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని,చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ. 9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని



తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ , రూ. 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు రాష్ట్రంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ జైలు యాత్ర.. ఓదార్పుయాత్ర లంటూ కూటమి ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. మాది మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రూరల్ కోఆర్డినేటర్, పిల్లి సత్తిబాబు, పెంకె సాయిబాబా, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పుడు వెంకటేశ్వరరావు నియోజకవర్గ, మండల కన్వీనర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం

## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, (చైతన్యరథం): అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని వాటిని అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు, ఆదివారం బొబ్బిలి పట్టణంలోని ఐదో వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమా న్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బేబినాయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సంవత్సర కాలంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందించామని కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి తెలియజేశారు, గత పాలకులు అభివృద్ధిని సంక్షేమాన్ని మరిచి విధ్వంసపాలన కొనసాగించడము విధితమే, గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సత్వరమే వాగ్దానాలు నెరవేర్చ డానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు, మండలం లోని గొర్లి సీతారాంపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి ప్రభుత్వ పాలన గూర్చి ప్రజల కు ఎమ్మెల్యే బేబినాయన వివరించారు.ఈ కార్యక్రమంలో బొబ్బి లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, ఐదో వార్డు కౌన్సిలర్ వెల గాడ హైమావతి, నాయకులు,కార్యక ర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమలోనూ పోటీ

విజయవాడ పశ్చిమ, (చైతన్యరథం): ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు తొలిఅడుగులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 56 డివిజన్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం గురించి వివరించాము అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీ జగన్మోహన్ రావు,సుబ్బారావు డివిజన్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్లు ముమ్మరం

విజయవాడ, (చైతన్యరథం): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, పొగాకు రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఏపీ మార్క్‌ఫెడ్ 2025 సీజన్‌కు సంబంధించిన హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్లను జూన్ 19, 2025 నుండి ప్రారంభించిందని ఏపీ మార్క్‌ఫెడ్ ఇన్‌ఛార్జ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. పారదర్శక, రైతు-స్నేహపూర్వక విధానాలు:

కొనుగోలు ప్రక్రియ సీఎంఏపీపీ ఏపీఏఐఎంఎస్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పారదర్శకంగా, రైతులకు అనుకూలంగా జరుగుతుందని ఆయన వెల్లడించారు.

తాజా కొనుగోళ్ల స్థితి:

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కొనుగోలు కేంద్రాలు: 11

బాపట్ల జిల్లా: ఇంకొల్లు, పాంగులూరు, పర్చూరు, బికె పాలెం (ప్రైవేట్ గోడౌన్), చీరాల

గుంటూరు జిల్లా: గుంటూరు, పెదకాకాని పల్నాడు జిల్లా: చిలకలూరిపేట, యడ్లపాడు

ప్రకాశం జిల్లా: గుండ్లపల్లి కొనుగోలు చేసిన బేళ్లు: 2,245 మొత్తం పరిమాణం: 2,088 మెట్రిక్ టన్నులు కొనుగోలు విలువ: ?17.20 కోట్లు రైతుల సంఖ్య : 724 మంది నుండి కొనుగోలు చేశారు.కొనుగోలు ప్రక్రియ సెప్టెంబర్ 2025 వరకు కొనసాగుతుంది అని ఆయన తెలియజేశారు.రైతులకు ముఖ్య సూచనలు విజ్ఞప్తులు:

రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల సహాయంతో సీఎంఏపీపీ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. లి ఏపీఏఐఎంఎస్ కింద నమోదైన రైతులకు మాత్రమే కొనుగోలుకు అర్హులు.

కొనుగోలు తేదీ, కేంద్రం, కేటాయించిన పరిమాణం గురించి ఎస్ఎంఎస్ ద్వారా రైతులకు సమాచారం అందుతుంది. ఎస్ఎంఎస్ ద్వారా షెడ్యూల్ చేయబడిన వారు మాత్రమే తమ ఉత్పత్తులను విక్రయించడానికి అనుమతించబడతారు.

బేళ్ల నాణ్యత ప్రమాణాలు:

బేళ్లు వేలాడే కాడలు లేకుండా శుభ్రంగా, ఏకరీతి ఆకారంలో ఉండాలి.

తేమ శాతం 20% లేదా అంతకంటే తక్కువ ఉండాలి.

బరువు 25 కిలోల నుండి 150 కిలోల మధ్య ఉండాలి.

ఫంగస్ సోకిన పొగాకు లేదా ఇతరత్రా చెత్త ఉన్న బేళ్లు తిరస్కరించబడతాయి.

తరుగు (%ణతీఋస్త్రవ - జబ్ఱఅస్త్ర%) ఆధారిత తగ్గింపులు:

పలచటి కాడ ఆకు: 1 కిలో తగ్గింపు

లావుపాటి కాడ ఆకు: 2 కిలోల తగ్గింపు

గ్రేడింగ్ ధరలు (హెచ్‌డి బర్లీ 2025):

శుభ్రమైన, తేనె రంగు, పరిపక్వత చెందిన ఆకు (దృఢత్వం మరియు స్థితిస్థాపకతతో కూడినది) - ?120/- కిలో

(హెచ్‌డిఎమ్): మధ్యస్థ పరిమాణం, లేత తేనె రంగు, మితంగా మృదువైనది - ?90/- కిలో

(హెచ్‌డిఎక్స్): పలచటి ఆకులు, బూడిద రంగు, మిశ్రమ నాణ్యత - ?60/- కిలో 20% కంటే ఎక్కువ తేమ ఉన్న లేదా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని బేళ్లు తిరస్కరించబడతాయన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద ప్రక్రియ:

గ్రేడ్ ధరల నిర్ధారణ

బయోమెట్రిక్ ధృవీకరణ

క్యూఆర్ కోడ్ ట్యాగింగ్

గిడ్డంగిలో నిల్వ

రైతులకు డిజిటల్ చెల్లింపులు

కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం రైతులు తమ గ్రామ వ్యవసాయ సహాయకులను, వ్యవసాయ అధికారులను లేదా మార్క్‌ఫెడ్ అధికారులను సంప్రదించాలని ఆయన పొగాకు రైతులకు సూచించారు.వ్యవసాయ, మార్కెటింగ్ మరియు గ్రామ సహాయకులతో సహా అన్ని క్షేత్ర స్థాయి అధికారులకు రైతులకు పూర్తి అవగాహన మరియు మద్దతు అందించాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి.ఇప్పటివరకు తమ హెచ్‌డి బర్లీ పొగాకును విక్రయించని రైతులు తమ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలని, కొనుగోలు కోసం షెడ్యూల్ పొందడానికి సంబంధిత అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ ప్రత్తిపాటి

చిలకలూరిపేట, (చైతన్యరథం): సూపర్ హామీలతో పాటు... ప్రజలకు ఇవ్వని హామీల్ని కూడా చంద్రబాబు అమలుచేస్తున్నారని, మునుముందు వారి సంతోషం కోసం ముఖ్యమంత్రి ఇంకాఎన్నో మంచిపనులు చేస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా పట్టణంలోని 21, 23, 24 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పనితీరు... సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రత్తిపాటి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అధికారులు... ఇతర సిబ్బంది పనితీరుపై ప్రత్తిపాటి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం ఫిర్యాదులపై వెంటనే అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకం లబ్ధి కలిగేలా చూడాలన్నారు. ప్రజలు చెప్పిన అంశంపై స్పందిస్తూ... కాలువల్లో పూడిక తీయడాన్ని ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారని ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాకాలంలో ఎక్కడా రోడ్లపై వర్షపునీరు నిలవకూడదని, మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా డ్రైనేజ్ లను శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. స్వార్ధపరులు..దోపిడీదారుల్ని ప్రజలు దూరం పెట్టాలని, పనిచేసే కూటమిప్రభుత్వానికి మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, గంజి మోహన్, కంచర్ల శ్రీను, కనమర్లపూడి రమేష్, మసాలా సాంబయ్య, సయ్యద్ మస్తాన్ వలి, తెల్లబాటి మోహనకృష్ణ, కంచర్ల వెంకటేష్, సిల్వర్ హరి, కాటాబత్తుని శ్రీనివాస్, కనమర్లపూడి లక్ష్మి తిరుమల, పోతురాజు, కౌన్సిలర్ లు మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# వేదాద్రి గ్రామంలో కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం విస్తృత పర్యటన

జగ్గయ్యపేట, ( మండలం వేదాద్రి గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ...ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విశదపరిచే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు."పాలనపై ప్రజల స్పందనతో చర్చించి, వారి ఆకాంక్షలను తీర్చే దిశగా కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతికి గురైందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం తిరిగి ప్రగతిపథంలోకి అడుగుపెట్టిందని స్పష్టం చేశారు.రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పని చేసే దూరదృష్టి గల నాయకుడు సీఎం చంద్రబాబు గారే అని అన్నారు. ఆయన నేతృత్వంలోనే సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ కల సాధ్యమవుతుందని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత గ్యాస్, తల్లి కి వందనం, మహిళలకు ఉచిత బస్సు, వృద్ధులకు పెన్షన్ వంటివి అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని అందరికీ చేరుస్తోంది.తరువాత తరం కోసం స్థిరమైన భవిష్యత్తును నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ఉద్యోగాలు, పెట్టుబడులు, శాశ్వత అభివృద్ధి ప్రధాన ధ్యేయాలుగా పనిచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకట నరసింహారావు ముల్లంగి రామకృష్ణారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాణావతు రవి, మాజీ సర్పంచ్ జగజ్జీవన్ రావు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా జానకిరామయ్య , తాళ్లూరు వెంకటేశ్వర్లు కొటారి ప్రసాద్ ఇన్నమూరి రాజు కళ్యాణం మురళి బండి వంశీ, గూగులోతు శివ నాయక్, తోమాటి నాగేశ్వరావు, మూడు రాంబాబు, కన్నా బుజ్జి, బండి నరేష్, కన్నా నాగయ్య, పసుమర్తి యాదగిరిరావు, భూక్య వెంకయ్య, పెరుగు రంగా, గూగులోతు బీముడు, ,కన్నా రవి, గునిశెట్టి శ్రీను, ఉప్పె మరియదాసు తదితరులు పాల్గొన్నారు







# మాచర్లలో ఎమ్మెల్యే జూలకంటి పర్యటన

మాచర్ల, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాచర్ల 9వ వార్డు, కోడెల శివప్రసాదరావు కాలనీలో ఆదివారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమంలో పాల్గొని, కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిని కాలనీ ప్రజలకు వివరించారు.





# ఇంటింటికీ బూరుగుపలి పర్యటన విజయవంతం

నిడదవోలు, (చైతన్యరథం):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినీ కార్యక్రమాలు అలాగే సాధించిన విజయాలు, అలాగే కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియ చేయడానికి నిడదవోలు పట్టణంలో వివిధ బూత్ లో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని ప్రారంభించి వార్డు ప్రజలకు కరపత్రాలను ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించారు. నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోమ్మిన వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ క్లస్టర్ ఆకుతోట సతీష్ కుమార్ యూనిట్ ఇంచార్జ్ ఎస్ కే కరీం యూనిట్ ఇన్చార్జ వరసల రామకృష్ణ బైపే రాజేశ్వరరావు ముప్పిడి సత్యనారాయణ గారు వెంద్రా ఫణీకుమార్ అంగర శ్యామ్ తోట నానాజీ గంగుమల్ల ప్రభావతి బూత్ కన్వీనర్ షోకత్ అలీ బూత్ కన్వీనర్ గంగుమల్ల శ్రీనివాస్ బూత్ కన్వీనర్ ముప్పిడి దుర్గాప్రసాద్ బూత్ కన్వీనర్ సర్వసిద్ధి గురుమూర్తి ఎండి షరీఫ్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.





జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# ప్రతి గిరిజన బిడ్డలు చదవాలి..బంగారు భవిష్యత్తు పొందాలి

**డ్రాపవుట్స్ లేకుండా ప్రతి ఒక్కరినీ చదివించే బాధ్యత సమాజమే చేపట్టాలి**

సర్వేపల్లి నియోజకవర్గం నుంచి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులను ఎ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విద్యార్థులను ప్రోత్సహించి ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు.

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న బషీర్‌ను ప్రత్యేకంగా సోమిరెడ్డి కితాబిచ్చారు. మనుబోలు హైస్కూలు విద్యార్థిని కంటేపల్లి మౌనిక (570/600), గొలగమూడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కొమరగిరి లావణ్య(548/600), చెన్నపల్లిపాళెం హైస్కూలు విద్యార్థిని పోట్లూరు లక్ష్మి(542/600), పొదలకూరు డీఎన్ఆర్ హైస్కూలు విద్యార్థిని చలంచర్ల శ్రావ్య(540/600), ముసునూరువారిపాళెం జెడ్పీ హైస్కూలు విద్యార్థిని కత్తి శ్రావణి(528/600) సాధించడం ఆనందంగా ఉందన్నారు. గిరిజన బాలికలందరూ 90 శాతానికి పైగా మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ చిన్నారులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగడం శుభపరిణామమన్నారు. ప్రతి గిరిజన బిడ్డ బాగా చదవాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించే దిశగా పయనించాలని నేను కోరుకుంటానన్నారు. డ్రాపవుట్లలో గిరిజన చిన్నారులు ఎక్కువ మంది ఉండటం దురదృష్టకరం..ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టి గిరిజన పిల్లలందరూ బడికి వెళ్లేలా చూడాలన్నారు. గిరిజన పిల్లలు చదువుకుంటామంటే అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ అధికారులు, గ్రామాల్లోని పెద్దలు, విద్యావంతులందరూ గిరిజన బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# వీఆర్ పాఠశాల అభివృద్ధి చేసిన తీరు అమోఘం

**మంత్రి నారాయణకు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజీజ్ కితాబ్**

నెల్లూరు, (చైతన్యరథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న విఆర్ మున్సిపల్ స్కూల్ ను పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి లు పరిశీలించారు. అనంతరం నారా లోకేష్ బస చేయనున్న అనీల్ గార్డెన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పి4 కార్యక్రమం కింద చరిత్ర కలిగిన విఆర్ స్కూల్ ను కనివిని ఎరుగని విధంగాన భూతో న భవిష్యత్తు అన్న రీతిలో మంత్రి నారాయణ అభివృద్ధి చేశారని అన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి మాత్రమే కాకుండా అత్యుత్తమ విద్య విలువలు అందజేస్తున్నారని తెలిపారు. అత్యంత నిరుపేదల పిల్లలకు మాత్రమే ఇక్కడ సీటు లభించిందని స్కూల్ ను చూస్తుంటే మేము ఇలాంటి స్కూల్లో ఎందుకు చదవలేదు అన్న అసూయ మొదలవుతుందని అన్నారు. వ్యాన్ భోజన సౌకర్యాలతో పాటు అత్యుత్తమ విద్య అందజేస్తున్నారని పేదరికం వల్ల చదువుకోలేకపోయాం అన్న ఆలోచన ఎవరికీ రాకూడదన్న ఉద్దేశంతో మంత్రి నారాయణ స్కూల్లో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ స్కూల్ ను చూసి ఎంపీ వీపీఆర్, డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ వారు తాము కూడా స్కూల్ లను నిర్మిస్తామని ముందుకు వచ్చారని తెలిపారు. వీఆర్ స్కూల్ ప్రారంభోత్సవానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేస్తున్నారని అందులో కూడా తమ స్వార్థం ఉందని లోకేష్ చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇదే సంస్కరణలు తీసుకొని వస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని తెలిపారు.



## మంత్రి లోకేష్‌కై వేమిరెడ్డి దంపతుల స్వాగతం

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరులో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఘన స్వాగతం పలికారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌కు చేరుకున్న ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు.



# తిరుగులేని వీరుడు ఏకలవ్యుడు

**జయంతి కార్యక్రమంలో మొగిలి కల్లయ్య**

కావలి, (చైతన్యరథం): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ని బాలకృష్ణారెడ్డి నగర గిరిజన ఎరుకల కాలనీలో ఏకలవ్య మహారాజు జయంతిని ఎరుకల కుటుంబ సభ్యులు సమక్షంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి కల్లయ్య మాట్లాడుతూ ఉదయాన్నే ఏకలవ్య మహారాజుని తలుచుకొని ఏ పని మొదలుపెట్టినా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఎరుకుల ప్రజలందరూ ఒకే తాటిపై నిలిచి ఏకలవ్య మహారాజుని స్మరించుకొని ఆయన ఆశయాలను ఇలాగే కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబుగారు.ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, అశ్విని బోగిరి రవణమ్మ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్, గిరిజన డైరెక్టర్ ఆవుల అరుణ్ అమ్మగారు 16వ వార్డు అధ్యక్షుడు ఇగుటూరి మాల్యాద్రి, బాబ్జి మొగిలి విజయ్ కుమార్ నాయబ్ రసూల్ కామంచి శ్రీనివాసులు మొగిలి సురేష్ మొగిలి బాబు గిరిజన ఎరుకల కుల పెద్దలు పాల్గొన్నారు.





వీల్ చైర్ సాయంతో రొట్టెల పండుగకు దివ్యాంగుడు

## కోటంరెడ్డి ఇలాకాలో సుపరిపాలన తొలి అడుగు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి అనుచరుల సందడి**

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాలమేరకు సుపరిపాలనలో తొలి ఏడాది తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అతివరపు యానాదయ్య , యూనిట్ ఇంచార్జ్ ఆషిక్ అలీ 43 బూత్ ఇంచార్జ్ తురక ఆనందరావు , కోబిబూత్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్ , నాయకులు దొమ్మరాజు ఓబుల్ రాజు, తురక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్ రాకకు పకడ్బందీ ఏర్పాట్లు

**మంత్రి నారాయణతో కలిసి పరిశీలించిన వేమిరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు నగరానికి వస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న కార్యక్రమాలను మినిస్టర్ పొంగూరు నారాయణతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పర్యవేక్షించారు.



## కంచెర్లకు ఘన నివాళి

**పాల్గొన్న నెల్లూరు టీడీపీ నేత చేజెర్ల**

ఒంగోలు, (చైతన్యరథం): ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్‌తండ్రి కంచర్ల రామయ్య ఉత్తర క్రియల సందర్భంగా, కందుకూరు లోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన చిత్ర పటానికి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి నివాళులు అర్పించి, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ గారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు టిడిపి నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు దర్శి హరికృష్ణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు రసూల్, కోవూరు టీడీపీ నాయకులు ఇందుపూరు మురళీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొని కంచర్ల రామయ్యకు నివాళులు అర్పించారు.



## వల్లూరు కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల పరామర్శ

కొండాపురం, (చైతన్యరథం): కొండాపురం మండలం సాయి పేట పంచాయతీలోని వల్లూరు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఉదయగిరి కాకర్ల సురేష్ పరామర్శించారు. ఇటీవల వల్లూరు వెంకటేశ్వర్లు తల్లి వల్లూరు రాగమ్మ వృద్ధాప్యం పైబడి మృతి చెందారు. ఇటీవల ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. రాగమ్మ ఏ లోకంలో ఉన్న ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల నాయకులు గ్రామ నాయకులు ఉన్నారు.



కాణిపాకం, తిరుమల పుణ్యక్షేత్రాల్లో

# పరిటాల కుటుంబం ప్రత్యేక పూజలు

**మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే సునీత, ధర్మవరం ఇన్చార్జి శ్రీరామ్**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు కాణిపాకం, తిరుమల క్షేత్రాలను సందర్శించుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, ఆమె చిన్న కుమారుడు పరిటాల సిద్ధార్థ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా కాణిపాకం క్షేత్రానికి వెళ్లారు. అక్కడ వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక



పూజలు చేశారు. అనంతరం తిరుమల క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పరిటాల శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్ర, కుమార్తె అమైరా రవీంద్ర కు కేశఖండన చేయించి మొక్కులు తీర్చుకున్నారు. తొలి ఏకాదశి లాంటి పర్వదినాన వినాయకుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కాణిపాకం వినాయకుడితోపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు బలాన్ని ఇవ్వాలని కోరుకున్నామన్నారు.

# మంత్రి నారాయణ పేరు సువర్ణాధ్యాయం

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరు జిల్లా చరిత్రలో మంత్రి నారాయణ పేరు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.. నెల్లూరులో విద్యాశాఖామంత్రి నారాలోకేష్ పర్యటన సందర్భంగా వీఆర్సీలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు.ఈ నేపథ్యంలో వీఆర్సీ పాఠశాలను ఆధునీకరించిన తర్వాత తొలిసారి ఎమ్మెల్యే కోటంరెడ్డి సందర్శించారు. మంత్రితో కలిసి క్రీడామైదానాన్ని ,తరగతి గదులు ,అదునాతన ల్యాబ్ లను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు..ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఘన చరిత్ర కలిగిన వీఆర్ హైస్కూల్ దీనస్థితిలోకి వెళ్ళిపోయిందని..వీఆర్సీని



చదువుల తల్లి కలల స్వర్గంగా మార్చేందుకు మంత్రి నారాయణ చేసిన కృషి అభినందనీయమన్నారు.. తన కుమార్తె షరీణికు బాధ్యతలు అప్పగించి అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు..నేను చదివిన వీఆర్సీ ఇంత గొప్పగా రూపుదిద్దుకొంటుందని అసలు ఊహించలేదన్నారు..భారత దేశంలోనే ఎక్కడా ప్రభుత్వ స్కూల్స్ లో సాధ్యం కానిది నారాయణ సార్ సాధించారని హర్షం వ్యక్తం చేశారు..అసాధ్యాన్ని సాధ్యం చేసిన మంత్రి నారాయణగారిని రాజకీయాలకి అతీతంగా అందరూ అభినందించాల్సిందేనాని ఆయన తెలిపారు..ధనవంతులు, పూర్వవిద్యార్థులు ఈ స్కూల్ ని సందర్శించాలని..అప్పుడే మరికొన్ని స్కూల్స్ రూపురేఖలు మారుతాయన్నారు..నారాయణసార్ జన్మ ధన్యమైందన్నారు..రాజకీయాల్లో అతికొద్దిమందికి ఇలాంటి అవకాశాలు వస్తాయని..ఇలాంటి అవకాశాన్ని సార్ సద్వినియోగం చేసుకున్నారన్నారు....రాబోయే రోజుల్లో మరిన్ని స్కూల్స్ ని వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామన్న మంత్రి సంకల్పం నెరవేరాలన్నారు..ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ క్రిష్ణకాంత్ , జాయింట్ కలెక్టర్ కార్తీక్, కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌కు నెల్లూరు నేతల ఘన స్వాగతం



నెల్లూరు అనిల్ గార్డెన్స్‌కు చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నెల్లూరు నేతలు ఘనంగా స్వాగతం పలికారు.

లోకేష్ కు స్వాగతం పలికిన టిడిపి మంత్రులు ఫరూక్, ఆనం,నారాయణ ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కాకర్ల సురేష్,కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. మాజీ మంత్రి రమేష్ రెడ్డి అనురాధ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మరియు టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ రసూల్, పార్టీ కార్యాలయ కార్యదర్శి డాక్టర్ ఊరందురు నరేంద్రబాబు ఉన్నారు.







# ఇంటింటికీ ఎమ్మెల్యే గౌరు చరిత

**ఏడాది పాలనపై వివరణ, వెన్నంటే ఉంటానని హామీ**

కల్లూరు, (చైతన్యరథం): అర్బన్ 37 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలని,వెంకటేశ్వర స్వామి గుడి,వాటర్ ట్యాంక్ లైన్ లలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ వార్డ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఎమ్మెల్యే కోటంరెడ్డి అనుచరులు

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాల అమలు తీరును క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్ రూరల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అశ్లాం, పోలూరు సుధాకర్, మస్తాన్ వివరించారు.





**సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బూత్ ఇంచార్జిలతో యూనిట్ ఇంచార్జిలతో నాయకులతో సమావేశం అయిన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



**ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ సరస్వతి శిశుమందిర్ స్కూల్ మరియు 48వ డివిజన్ చంద్రయ్య నగర్ నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారు.**

చైతన్యరథం

# రైల్వేస్టేషన్‌లో ఎమర్జెన్సీ డెలివరీ

◆ పురిటినొప్పులతో రైలు ఆపేశారు.. ◆ హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో ఆర్మీ డాక్టర్ వైద్యం



ఝాన్సీ: మాతృత్వం ఒక వరం. మాతృమూర్తులు తొమ్మిది నెలలు కడుపులో మోసి బిడ్డను ప్రసవించేందుకు చావు అంచుల వరకూ వెళ్లి జన్మనిస్తుంటారు. నిండు చూలాలైన ఒక మహిళ రైలు ప్రయాణంలో ఉండగానే తీవ్రమైన నొప్పులు రావడంతో రైలును సమీపంలోని స్టేషన్‌లో ఆపారు. తక్షణ వైద్య సాయం అందకపోతే తల్లీబిడ్డలకు ప్రమాదకర పరిస్థితి. యాదృచ్ఛికంగా రైలు కోసం వేచి ఉన్న మెడికల్ ఆఫీసర్ ఒకరు తక్షణ సాయానికి ముందుకొచ్చారు. తనకు అందుబాటులో ఉన్న చిన్నచిన్న పరికరాలతో వైద్యం చేయడంతో ఆ గర్భిణికి సుఖప్రసవమైంది. ఆ వెంటనే ఆసుపత్రికి తరలించగా తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్టు వైద్యులు ధ్రువీకరించారు. శనివారం మధ్యాహ్నం ఝాన్సీ రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.

నార్త్ సెంట్రల్ రైల్వే ఝాన్సీ డివిజన్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి మనోజ్ కుమార్ సింఘ్ ఆ వివరాలను అందించారు. పాన్వెల్-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఒక గర్భిణికి నొప్పులు తీవ్రం కావడంతో ఝాన్సీ స్టేషన్‌లో ఆమెను కిందకు దించారు. పరిస్థితి గమనించిన ఒక మహిళా టిక్కెట్ స్టాఫ్ మెంబర్, మరొక ఆర్మీ అధికారి వెంటనే అక్కడకు చేరుకున్నారు. వీల్ చైర్‌లో ఆమెను తరలించే ప్రయత్నం చేస్తుండగా, మరో రైలు కోసం వేచి చూస్తున్న ఆర్మీ మెడికల్ కార్ప్స్ మెడికల్ అధికారి మేజర్ డాక్టర్ రోహిత్ బచ్వాలా (31) అక్కడకు చేరుకున్నారు. సమయం లేకపోవడం, పరిస్థితి తీవ్రత గుర్తించిన ఆయన వెంటనే రైల్వేస్టేషన్‌లోనే డెలివరీకి నిర్ణయం తీసుకున్నారు. సరైన ఆపరేషన్ థియేటర్ లేనప్పటికీ అందుబాటులో ఉన్న పరికరాలతో వైద్యం మొదలుపెట్టారు. దీంతో గర్భిణికి సుఖప్రసవమైంది. వెంటనే హెయిర్ క్లిప్‌తో బొడ్డు పేగును బిగించి, దానికి కత్తిరించేందుకు పాకెట్ నైఫ్‌ను ఉపయోగించారు. వెంటనే తల్లీబిడ్డను అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి చేర్చారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు ధ్రువీకరించారు.

**తల్లీబిడ్డకు ఆపాయం అనే..**

'సమయం మించిపోతే తల్లీబిడ్డకు అపాయం అని గుర్తించి ఆ ఏరియాను మేక్‌షిఫ్ట్ డెలివరీ ప్రాంతంగా చేసి అందుబాటులో ఉన్న పరికరాలతో వైద్యం అందించాను. భగవంతుడి దయవల్లే ఆ సమయంలో నేను అక్కడ ఉన్నాను. వైద్యులుగా మేము ఎలాంటి ఎమర్జెన్సీ పరిస్థితుల్లో కూడా వైద్య సాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలి. రెండు జీవితాలను కాపాడేందుకు దేవుడు నాకు అవకాశం ఇచ్చాడు' అని మేజర్ బచ్వాలా చెప్పారు. ఎమర్జెన్సీ కేసును విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఆయన యథాప్రకారం హైదరాబాద్ ట్రైన్‌లో తన జర్నీ కొనసాగించారు.

### ఒక్క రోజూ పనిచేయలేదు

**కానిస్టేబుల్‌కు రూ.28 లక్షల జీతం**

అతడు పుష్కరకాలం క్రితం 2011లో పోలీసు కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ డ్యూటీలో మాత్రం చేరలేదు. కనీసం ట్రైనింగ్ కూడా పూర్తి చేసుకోలేదు. జీతం మాత్రం పుచ్చుకుంటూనే ఉన్నాడు. ఇప్పటివరకూ అతడికి శాలరీ కింద రూ.28 లక్షలు అందింది. మధ్యప్రదేశ్‌లో వెలుగు చూసింది. వివరాలను ఏసీపీ ఖతేర్కర్ మీడియాకు తెలిపారు. ఈ క్రమంలో అతడిని పిలిపించి ప్రశ్నించగా తనకు మానసిక సమస్యలు ఉన్నట్టు అతడు తెలిపాడు. తన వాదనకు ఆధారాలుగా పలు డాక్యుమెంట్స్‌ను కూడా సమర్పించాడు. ఇప్పటివరకూ సదరు కానిస్టేబుల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.1.5 లక్షలు తిరిగి ఇచ్చినట్టు ఏసీపీ తెలిపారు. మిగిలిన మొత్తాన్ని తనకు భవిష్యత్తులో లభించే శాలరీ నుంచి కట్ చేసుకోవాలని చెప్పినట్టు తెలిపారు. ఈ విషయంలో విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# ఆ బంగ్లా తక్షణం ఖాళీ చేయండి



◆ మాజీ సీజేఐకి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: ప్రధాన న్యాయమూర్తి బంగ్లాను తక్షణం ఖాళీ చేయాలని మాజీ సీజేఐ చంద్రచూడ్‌కి సుప్రీంకోర్టు ఆదివారం నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఉంటున్న నివాసాన్ని తక్షణం స్వాధీనం చేసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు లేఖ రాసింది. ప్రధాన న్యాయమూర్తి ఉండే అధికారిక నివాసాన్ని మాజీ సీజేఐ చంద్రచూడ్ తక్షణం ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు అల్టిమేటం జారీ చేసింది. ఆ నివాసాన్ని ఖాళీ చేయడంతో పాటు కోర్టు హౌసింగ్ పూల్‌కు అందజేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎలాంటి జాప్యం లేకుండా తక్షణం చంద్రచూడ్ ఉంటున్న నివాసాన్ని స్వాధీనం చేసుకోవాలని కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖకు సుప్రీంకోర్టు పరిపాలనా విభాగం లేఖ రాసింది. తన కుమార్తెలకు ఉన్న ప్రత్యేక ఇబ్బందుల కారణంగానే.. తాను ఆ నివాసం ఖాళీ చేయడం ఆలస్యం అయిందని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. గడువు ముగిసినా అధికారిక నివాసంలో ఉన్నారంటూ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఉంటున్న ఇంటిని తక్షణ స్వాధీనానికి సుప్రీంకోర్టు లేఖ రాయడం అసాధారణమని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

# 22 రోజుల తర్వాత హ్యాంగర్‌కు..

❑ తరలించిన ఎఫ్-35 ఫైటర్ జెట్

❑ మరమ్మతులు చేసేందుకు సన్నాహకాలు



తిరువనంతపురం: సాంకేతిక కారణాలతో కేరళలోని తిరువనంతపురం విమానాశ్రయంలో 22 రోజులుగా నిలిచిపోయిన బ్రిటిన్ రాయల్ నేవీకి చెందిన యుద్ధ విమానం ఎఫ్-35బిను ఎట్టకేలకు విమానాశ్రయం ప్రాంగణం నుంచి ఆదివారం తరలించారు. విమానాన్ని మరమ్మతులు చేసేందుకు ఎయిర్‌లిఫ్ట్ చేసేందుకు సన్నాహకాలు ప్రారంభించారు. ఎఫ్-35 జెట్ మరమ్మతు కోసం బ్రిటిష్ రాయల్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌బస్ ఏ400ఎం అట్లాస్‌లో నిపుణుల బృందం తిరువనంతపురం విమానాశ్రయానికి ఉదయం చేరుకుంది. దీంతో జెట్‌ను నిలిచిపోయిన ప్రదేశం నుంచి హ్యాంగర్‌కు తరలించారు. ఇండో-యూకే నావికా విన్యాసాల్లో గత నెలలో పాల్గొన్న ఎఫ్-35బీ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో జూన్ 14న తిరు వనంతపురం విమానాశ్రయంలో అత్యవసరంగా దించారు. భారత వాయుసేన విమానం సురక్షితంగా దిగేందుకు, ఇంధనం నింపేందుకు, లాజిస్టిక్ అసిస్టెన్స్ అందించింది. అయితే విమానం ప్రీ-డిపార్చర్ తనిఖీల్లో హైడ్రాలిక్ వైఫల్యాన్ని కనుగొన్నారు. ముగ్గురు టెక్నీషియన్లతో కూడిన రాయల్ నేవీకి చెందిన చిన్న టీమ్ మరమ్మతు చేపట్టినప్పటికీ సమస్య తీవ్రత కారణంగా మరమ్మతు పనులు అసంపూర్తిగానే ఉండిపోయాయి. నిలిచిపోయిన ఫైటర్ జెట్‌కు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) భద్రత కల్పించింది. తొలుత జెట్‌ను హ్యాంగర్‌కు తరలించేందుకు ఎయిర్ ఇండియా సుముఖత వ్యక్తం చేసి నప్పటికీ బ్రిటిష్ రాయల్ నేవీ అందుకు నిరాకరించింది. అయితే ఆ తర్వాత జెట్‌ను హ్యాంగర్‌కు తర లించేదుకు సుముఖత తెలిపింది.

# దీర్ఘాయుష్మ ప్రాప్తిరస్తు

**దలైలామాకు మోదీ జన్మదిన శుభాకాంక్షలు**



టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ పుట్టినరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ, సహనానికి మీరు ప్రతీక అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా ఆదివారంతో 90 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దలైలామాను 'ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణ'కు చిహ్నంగా మోదీ అభివర్ణించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో ఆయన దీర్ఘాయుష్షును పొంది ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున దలైలామాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చేశారు: రాహుల్

న్యూఢిల్లీ: పాట్నాలో వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యకు గురికావడంపై బీహార్ ప్రభుత్వాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దేశంలో బిహార్‌ను నేరాల రాజధానిగా బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మార్చారని రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారిపోయాయని అన్నారు. ప్రజలను కాపాడలేని ప్రభుత్వానికి ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలే కాదని, బీహార్ ప్రభుత్వాన్ని కాపాడుకునే ఎన్నికలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. గోపాల్ ఖేమ్కా శుక్రవారం రాత్రి తన నివాసం వద్ద దారుణ హత్యకు గురయ్యారు. ఖేమ్కా కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన అగంతకుడు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో ఖేమ్కా మృతిచెందారు. ఖేమ్కాకు మగధ్ ఆసుపత్రి సహా పలు పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఆయన కుమారుడు ఒక భూమి తగాదాలో హాజీపూర్‌లో ఏడేళ్ల క్రితం హత్యకు గురయ్యాడు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఖేమ్కా హత్య రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

**ఖేమ్కా హత్యను సవాలుగా తీసుకున్నాం..**

కాగా, ఖేమ్కా హత్యను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి తెలిపారు. సిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. నేరస్థులను విడిచిపెట్టవద్దనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కారాదని బిహార్ పోలీసులను హెచ్చరించారని తెలిపారు. నేరాల రాజధానిగా బీహార్‌ను పేర్కొంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడేందుకు ఆయన నిరాకరించారు.

**గ్యాంగ్ లీడర్ భార్యతో ఎఫైర్..**

### వెంటాడి చంపే యత్నం..

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఇప్పు గ్యాంగ్‌కు పోలీసు రికార్డుల్లో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌గా పేరుంది. అర్షద్ టోపి అనే వ్యక్తి ఆ గ్యాంగులో సభ్యుడిగా ఉన్నాడు. అతడు ఏకంగా ఆ గ్యాంగ్ లీడర్ భార్యతో సంబంధం పెట్టుకున్నాడు. గురువారం ఇద్దరూ బైకు మీద బయటకు వెళ్లారు. ఈ నేపథ్యంలోనే వారు ప్రయాణిస్తున్న బైకు యాక్సిడెంట్‌కు గురైంది. గ్యాంగ్ లీడర్ భార్య తీవ్రంగా గాయపడింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. అర్షద్ చిన్న గాయాలతో బయటపడ్డాడు. భార్య చనిపోవటంతో ఇప్పు గ్యాంగ్ లీడర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తన భార్యకు, అర్షద్‌కు సంబంధం ఉందని తెలియటంతో ఆగ్రహంతో ఊగిపోయాడు. తన భార్య చావుకు అర్షద్ కారణమని గ్యాంగ్ లీడర్ భావించాడు. అతడ్ని చంపి పగ తీర్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఈ నేపథ్యంలోనే గ్యాంగ్ మొత్తం అర్షద్‌కు వ్యతిరేకంగా మారింది. అతడ్ని వెతికిపట్టుకుని చంపాలని డిసైడ్ అయింది. దీంతో అర్షద్ డీసీపీ ఆఫీసుకు వెళ్లాడు. పోలీసులు అతడి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. పోలీసులును కలిసిన తర్వాత అర్షద్ అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఇప్పు గ్యాంగ్ అతడ్ని పట్టుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# ఎలన్ మస్క్ అమెరికా పార్టీ

- వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ విషయంలో వివాదాలు
- ట్రంప్‌తో విభేదాల నేపథ్యంలో పార్టీ ప్రారంభం
- మీ స్వేచ్ఛను మీకు అందించడానికేనంటూ ప్రకటన

వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌ల మధ్య వివాదాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. మస్క్ ఆ బిల్లును మొదటినుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ట్రంప్‌కు వ్యతిరేకంగా మారారు. బహిరంగంగా, సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తూ వస్తున్నాడు. ట్రంప్ ప్రభుత్వం బిల్లును అమల్లోకి తెస్తే.. కొత్త పార్టీ ప్రారంభిస్తానని గతంలోనే స్పష్టం చేశాడు. ఈ మేరకు కొత్త పార్టీ పేరు కూడా ప్రకటించాడు. 'అమెరికా పార్టీ' అని దేశం పేరుతోటే పార్టీ పేరు పెట్టాడు. మస్క్ ఎంత అడ్డుకున్నా.. బిల్లు మాత్రం ఆగలేదు. శుక్రవారం వైట్ హౌస్‌లో జరిగిన 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ట్రంప్ తన కలల బిల్లుపై సంతకం చేశారు. దీంతో బిల్లు అమల్లోకి వచ్చింది. బిల్లు అమల్లోకి రావటంతో మస్క్ ముందు చెప్పినట్లుగానే కొత్త పార్టీని ప్రారంభించాడు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టాడు. ఆ పోస్టులో 'మన దేశాన్ని నష్టాలలోకి నెట్టే వృధా ఖర్చులు, అవినీతి.. ఇవన్నీ చూస్తుంటే.. మనం ప్రజాస్వామ్యంలో కాకుండా ఒక పార్టీ పాలనలో ఉన్నట్టు ఉంటుంది. మీ స్వేచ్ఛను మళ్లీ మీకు అందించడానికి ఈ రోజు అమెరికా పార్టీ ఏర్పడింది. ఇదే మీకు కావలసిన కొత్త రాజకీయ పార్టీ' అని పేర్కొన్నాడు.



## ట్రంప్ బిల్లుతో ఇక వారికి కష్టమే..

వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. ట్రంప్ సంతకంతో బిల్లు అమల్లోకి వచ్చేసింది. శుక్రవారం వైట్ హౌస్‌లో జరిగిన 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ట్రంప్ పాల్గొన్నారు. తన కలల బిల్లుపై ఆయన సంతకం చేశారు. ఈ బిల్లుతో వలసదారులకు కష్టంగా మారుతుందన్న చర్చ సర్వత్రా జరుగుతోంది.

**బిల్లులో కీలక అంశాలు ఇవే..**

ప్రభుత్వ వ్యయాన్ని భారీగా తగ్గించడం, ఆహార సబ్సిడీల్లో కోత విధించటం, గ్రీన్ ఎనర్జీకి ప్రోత్సాహకాలను రద్దు చేయటం, వలసదారులను స్వదేశాలకు తిప్పిపంపేందుకు కఠిన చర్యలు తీసుకోవటం, విద్యా రుణాల సాయాన్ని తగ్గించటం, రక్షణ రంగానికి అధిక నిధులు కేటాయించడం, ఆరోగ్య రంగానికి సంబంధించిన సబ్సిడీల్లో కోత విధించటం, కొత్తగా జన్మించిన పిల్లల పేరిట వెయ్యి డాలర్ల చొప్పున జమ చేయటం, దిగుమతులపై మరిన్ని ఆంక్షలు విధించటం వంటి వాటితో పాటు చాలా అంశాలు 940 పేజీల ఆ బిల్లులో ఉన్నాయి.

## యుద్ధం ముగిశాక..
## తొలిసారి కనిపించిన ఇరాన్ అధినేత



ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య 12 రోజుల పాటు భీకర యుద్ధ జరిగిన సంగతి తెలిసిందే. రెండు దేశాలు హోరాహోరీగా మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేసుకున్నాయి. దాదాపు 12 రోజుల పాటు ఈ యుద్ధం కొనసాగింది. 12 రోజుల తర్వాత రెండు దేశాలు కాల్పుల విరమణకు వచ్చాయి. 10 రోజుల కిందట ఈ ఒప్పందం జరిగింది. అయితే, యుద్ధం కారణంగా ఇరాన్ బాగా నష్టపోయింది. వందల మంది చనిపోయారు. యుద్ధంలో 900 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఎక్కడ కూడా కనిపించలేదు. చాలా రోజుల తర్వాత ఆయతుల్లా బయట కనిపించారు. శనివారం మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ మసీదులో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియో ఆయతుల్లా కుర్చీ దగ్గరకు రాగానే.. అక్కడి జనం పైకి లేచి ఆయనకు జేజేలు కొడుతూ ఉన్నారు. ఆయన కుర్చీలో కూర్చున్నా జేజేలు మాత్రం ఆగలేదు. 41 సెకన్ల ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, ఆయతుల్లా ఖమేనీ 1989లో ఇరాన్‌లో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇరాన్ అణు బాంబు తయారీకి అమెరికా పూర్తి వ్యతిరేకంగా మారిపోయింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ దేశానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు సైతం చేసింది.

## జపాన్‌లో అగ్నిపర్వత విస్ఫోటనం..

**ఆ జోస్యం నిజం కానుందంటూ జనాల్లో గుబులు**

జపాన్‌లోని షిన్మోడాకే అగ్నిపర్వతం బద్దలు కావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. గత బుధవారం అర్ధరాత్రి అగ్ని పర్వతం నుంచి దట్టమైన పొగ, బూడిద ఎగిసిపడటం ప్రారంభించాయి. దక్షిణ క్యూషూలో శుక్రవారం రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో మరోసారి భూమి కంపించడంతో అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆ ప్రాంతంలో శనివారం కూడా భూకంపం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. రేయో టాట్సుకీ రూపొందించిన మాంగా కార్టూన్‌లో పేర్కొన్న జోస్యం నిజం కాబోతోందని టెన్షన్ పడిపోతున్నారు. రేయో టాట్సుకీ అనే చిత్రకారిణి 1999లో తన మాంగా కార్టూన్‌లో జపాన్‌ను సునామీ ముంచెత్తుతుందని హెచ్చరించారు. ఆ జోస్యం 2011లో నిజం కావడంతో రేయో పాపులారిటీ పెరిగిపోయింది. ఇక 2021లో రెండో ఎడిషన్ మాంగా కార్టూన్‌లను విడుదల చేసిన ఆమె 2025 జూలైలో మరో ప్రకృతి విపత్తు గురించి హెచ్చరించారు. ప్రస్తుతం భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెలుగు చూస్తుండటంతో టెన్షన్ మొదలైంది.

# టెక్సాస్‌ను వదలని వరదలు

- 51కి చేరిన మృతులు..27 మంది బాలికల గల్లంతు

అమెరికా: ప్రకృతి ప్రకోపిస్తే ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. నిమిషాల్లో భూమి మాయమైంది. 51 మంది మృతి చెందారు. 27 మంది బాలికలు కనిపించకుండా పోయారు. ఇదీ.. అగ్రరాజ్యం అమెరికాలోని టెక్సాక్ రాష్ట్రానికి సంభవించిన వరదల విలయతాండవం. కెర్ కౌంటీలో వరదల కారణంగా 15 మంది పిల్లలు సహా కనీసం 43 మంది మరణించారు. సమీపంలోని కౌంటీలలో కనీసం ఎనిమిది మంది చనిపోయారు. విధ్వంసకరంగా కనిపిస్తున్న చెట్లు.. బోల్తాపడి చెట్ల మీద, కల్వర్టుల మీదా కూర్చొన్న కార్లు, బురదతో నిండిన శిథిలాలతో సెంట్రల్ టెక్సాస్ భయానకంగా మారింది. కెర్ కౌంటీలోని నది వెంబడి ఉన్న క్రైస్తవ వేసవి శిబిరమైన క్యాంప్ మిస్టిక్‌లో ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా అభ్యసిస్తున్న 27 మంది బాలికలు వరద నీటిలో కొట్టుకుపోయారు. వీరి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. శుక్రవారం తెల్లవారుజామున కేవలం 45 నిమిషాల్లోనే గ్వాడాలుపే నది విధ్వంసకరంగా మారిపోయింది. వేగంగా ప్రవహించుకుంటూ వచ్చిన వరదనీరు నిమిషాల్లోనే 26 అడుగులు (8 మీటర్లు) ఎత్తు పెరిగి ఇళ్లు, వాహనాలను తుడిచిపెట్టింది. అటు, శనివారం కూడా శాన్ ఆంటోనియో వెలుపల వర్షాలు కురుస్తూనే ఉండటంతో ప్రమాద హెచ్చరికలు జారీ అవుతూనే ఉన్నాయి. ఆకస్మిక వరద హెచ్చరికలు ఇంకా కొనసాగుతున్నాయి. వరదల్లో కొట్టుకుపోయిన బాధితులను వెతకడానికి, చెట్లలో చిక్కుకున్న వారిని రక్షించడానికి హెలికాప్టర్లు, పడవలు, డ్రోన్‌ల సాయంతో గాలింపు, సహాయక చర్యలు చేపట్టారు.









## పిల్లిని చూసుకుంటే కోట్ల ఆస్తి మీదే..

వేలు, లక్షల కోట్ల ఆస్తి ఉన్న వాళ్లు తమకిష్టమైన జంతువుల పేరు మీద కోట్ల రూపాయల ఆస్తులు జమ చేయటం గురించి వినే ఉంటారు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే స్టోరీ మాత్రం ఇందుకు భిన్నమైనది. ఓ వృద్ధుడు పెంపుడు పిల్లి కోసం తన ఆస్తి మొత్తం రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. అది కూడా ఆ పిల్లిని సురక్షితంగా పెంచే వారికి ఆస్తి దారాదత్తం చేస్తానంటున్నాడు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. చైనాలోని గాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌కు చెందిన 82 ఏళ్ల లాంగ్ అనే వ్యక్తి భార్య పదేళ్ల క్రితం చనిపోయింది. అతడికి పిల్లలు కూడా లేరు. భార్య చనిపోయినప్పటి నుంచి ఒంటరితనంతో బాధపడుతున్నాడు. అలాంటి అతడి జీవితంలోకి కొన్ని పిల్లులు వచ్చి చేరాయి. కొన్ని నెలల క్రితం.. ఓ వర్షపు రోజున వీధిలో కొన్ని పిల్లులు దొరికాయి. వాటికి తల్లి లేకపోవటంతో ఇంటికి తెచ్చి పెంచు కుంటూ ఉన్నాడు. ఆ పిల్లల కారణంగా లాంగ్ ఒంటరితనం దూరం అయింది. అయితే, ఆ పిల్లుల్లో క్షియాన్బా అనే పిల్లి తప్ప మిగిలినవన్నీ అనారోగ్యం కారణంగా చనిపోయాయి. దీంతో లాంగ్‌కు క్షియాన్బాకు మధ్య బంధం బాగా పెరిగింది. దాన్ని కంటికి రెప్పలా కాపా డుకుంటూ ఉన్నాడు. అయితే, తను చనిపోతే ఆ పిల్లి పరిస్థితి ఏంటి? అన్న భయం ఆయనకు పట్టుకుంది. తను చనిపోయిన తర్వాత కూడా క్షియాన్బాను ఎలాం టి స్వార్థం లేకుండా ప్రేమగా పెంచుకునే వారికోసం అన్వేషిస్తున్నాడు. ఈ మేరకు గాంగ్‌డాంగ్ రేడియో, టీవీల్లో దీనిపై ప్రకటన ఇచ్చాడు. 'నేను చనిపోయిన తర్వాత నా పిల్లిని ప్రేమగా చూసుకునే వారు కావాలి. అది చనిపోయే వరకు ప్రేమగా చూసుకోవాలి. దానికి ప్రతిఫలంగా నా ఆస్తి మొత్తం రాసిస్తాను. నాకు ఓ అపార్ట్‌మెంట్, బ్యాంకులో సేవింగ్స్ ఉన్నాయి' అని చెప్పాడు.



## అమెరికాలో నీరవ్ మోదీ తమ్ముడి అరెస్ట్

భారతీయ బ్యాంకులను రూ.వేల కోట్ల మేర మోసంచేసి విదేశాలకు పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ తమ్ముడు నేహల్ మోదీని అమెరికా అధికారులు అరెస్టు చేశారు. నేహల్‌ను అప్పగించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) అభ్యర్థించిన నేపథ్యంలో శుక్రవారం అమెరికా అధికారులు అరెస్టు చేశారు. అతడిపై కేసు విచారణ ఈ నెల 17న ఉంటుందని, ఆ రోజున నేహల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే వీలుందని అధికారులు తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్ బీ) నుంచి రూ.13,000 కోట్ల మేర రుణాలు తీసుకుని, మోసం చేసిన కేసులో ఈ అరెస్టు జరిగింది. నేహల్, నీరవ్ మోదీలతో పాటు వారి సమీప బంధువు మెహుల్ చోక్సీ కూడా ఈ మోసంలో పాలు పంచుకున్నట్లు అభియోగాలున్నాయి. అక్రమ నిధులను దాచడం, వాటిని బదిలీ చేయడం, కీలక ఆధారాలను ధ్వంసం చేయడంలో నీరవ్ నేహల్ సాయం చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈడీ తన ఛార్జిషీట్లో నేహల్ పేరును చేర్చింది. మోసం వెలుగులోకి వచ్చిన తర్వాత నేహల్ మోదీ తన సోదరునికి అత్యంత సన్నిహితుడైన మిహిర్ బన్సాలీతో కలిసి దుబాయ్ నుంచి 50 కిలోల బంగారం, అధిక మొత్తంలో నగదు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.





# చరిత్ర సృష్టించిన టీమిండియా



ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్‌పై సాధికారక విజయాన్ని నమోదు చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌పై టెస్ట్ మ్యాచ్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ రాణించి ఇంగ్లండ్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ ఆరు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ ఆరు వికెట్లు తీసి ఇంగ్లండ్ వెన్ను విరిచారు. దీంతో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది. శనివారమే మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఐదో రోజు లంచ్ సమయానికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. 83 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఇంగ్లండ్‌ను జేమీ స్మిత్ (44 నాటౌట్), బెన్ స్టోక్స్ (33) ఆదుకున్నారు. ఆరో వికెట్‌కు 70 పరుగులు జోడించారు. అయితే ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీశాడు. బెన్ స్టోక్స్‌ను ఆరో వికెట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత మిగతా బ్యాటర్లు ఎవరూ భారత బౌలర్లను ఇబ్బంది పెట్టలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ ఆరు వికెట్లు దక్కించుకోగా, సిరాజ్, ప్రసిద్ధ్, వాషింగ్టన్ సుందర్, జడేజా ఒక్కో వికెట్ తీశారు. ఇక, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషిం చాడు. రవీంద్ర జడేజా, జైస్వాల్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ అర్ధశతకాలు సాధించారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ ఆరు వికెట్లు తీసి పతనాన్ని శాసించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ ఆ బాధ్యతను తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఆకాష్ దీప్ మొత్తం పది వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 427/6 పరుగులు చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులు చేసింది.






- రెండో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై ఘనవిజయం
- ఆరు వికెట్లతో నడ్డివిరిచిన ఆకాష్‌దీప్

### డ్రా కోసం ప్రయత్నించినా..

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో లక్ష్యం భారీగా ఉండడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు డ్రా కోసం ప్రయత్నించారు. తొలి టెస్ట్‌కు భిన్నంగా కాస్త నెమ్మదిగా ఆడారు. చివరి రోజు భారత బౌలర్లు సంయమనంతో బౌలింగ్ చేస్తుండటం, లక్ష్యం భారీగా ఉండడమే ఇందుకు కారణం. టీమిండియా బౌలర్ ఆకాష్ దీప్ చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లను కకావికలం చేశాడు. ఆకాష్ దీప్ ఆరు వికెట్లు తీయటంతో వెంటవెంటనే వికెట్లు కోల్పోయారు. శనివారమే మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఐదో రోజు లంచ్ సమయానికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. 83 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఇంగ్లండ్‌ను జేమీ స్మిత్ (44 నాటౌట్), బెన్ స్టోక్స్ (33) ఆదుకున్నారు. ఆరో వికెట్‌కు 70 పరుగులు జోడించారు. అయితే ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీశాడు. బెన్ స్టోక్స్‌ను ఆరో వికెట్‌గా పెవిలియన్ చేర్చాడు. అప్పటికీ ఇంగ్లండ్ 44 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయానికి మరో 442 పరుగులు అవసరం కాగా ఆకాష్ దీప్ మరోసారి దెబ్బకొట్టాడు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో కోలుకోవడం కష్టమైంది. దీంతో ఓటమి తప్పలేదు.

# డబుల్ సెంచరీ కొట్టి తీరుతా..



### గిల్ నాకు స్ఫూర్తి.. ఇంగ్లండ్‌కు సూర్యవంశీ వార్నింగ్!

వైభవ్ సూర్యవంశీ..14 ఏళ్ల వయసులోనే స్టార్‌డమ్ సంపాదించాడు. అండర్-19లో ఆడుతూ వెలుగులోకి వచ్చిన ఈ యువ బ్యాటర్.. ఐపీఎల్-2025తో ఓవర్‌నైట్ స్టార్‌గా అవతరించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన సూర్యవంశీ.. 7 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 252 పరుగులు చేశాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్ కొట్టాడు. 35 బంతుల్లోనే సెంచరీ బాది పాత రికార్డులకు పాతర వేశాడు. అక్కడితో ఆగని వైభవ్.. ఇంగ్లండ్ టూర్‌లో భారత అండర్-19 జట్టుకు ఆడుతూ 52 బంతుల్లోనే మెరుపు శతకం బాదాడు. 10 ఫోర్లు, 7 సిక్సులు బాదిన సూర్యవంశీ.. 78 బంతుల్లో 143 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. అలాంటోడు ప్రత్యర్థులకు మరోమారు హెచ్చరికలు జారీ చేశాడు. ఇంతకీ వైభవ్ ఏమన్నాడంటే..

యూత్ వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన ప్లేయర్‌గా నిలవడంపై వైభవ్ సూర్యవంశీ స్పందించాడు. రికార్డు సృష్టించినట్లు తనకు తెలియదని అన్నాడు. 'నేను రికార్డు సృష్టించాననే విషయం నాకే తెలియదు. 100 మార్క్‌ను అందుకున్నాక మా టీమ్ మేనేజర్ అంకిత్ ఈ విషయం చెప్పారు. నెక్స్ట్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ కొట్టాలని అనుకుంటున్నా. తప్పకుండా 50 ఓవర్లు బ్యాటింగ్ చేసి 200 మార్క్‌ను అందుకోవాలని భావిస్తున్నా. నేను ఎంత ఎక్కువగా పరుగులు చేస్తే అది టీమ్‌కు అంత మంచి చేస్తుంది' అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు. టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తనకు స్ఫూర్తి అని పేర్కొన్నాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో గిల్ బ్యాటింగ్ అదిరిపోయిందని, అతడిలా భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలని అనుకుంటున్నానని తెలిపాడు. మరింత నిబద్ధత, క్రమశిక్షణతో బ్యాటింగ్ చేయాలని భావిస్తున్నానని వ్యాఖ్యానించాడు.